# క్రైమ్ ది మిర్రర్®

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
26-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 24

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఐక్యంగా ఎదుర్కొందాం

ముష్కర మూకల కుట్రలను తిప్పికొడదాం

కాంగ్రెస్ నేత రాహుల్ పిలుపు

పహల్గాం ఉగ్రదాడి బాధితుడికి పరామర్శ

శ్రీనగర్: దేశ ప్రజలంతా కలిసికట్టుగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. మనమంతా ఐక్యంగా ఉంటే ఉగ్రవాదం అంతం కావడం ఖాయమని చెప్పారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి, విభజన తీసుకురావాలన్న లక్ష్యంతోనే పహల్గాంలో

2లో

## మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



సిద్దిపేట,(క్రైమ్ మిర్రర్): వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని

## పాక్ పౌరుల జాబితా పంపండి

రాష్ట్రల సిఎంలకు అమిత్ షా ఆదేశం

అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్): ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో

2లో

# కాంగ్రెస్‌కు బిగ్ ఝలక్!

తిరిగి బీఆర్ఎస్‌లోకి ఐదుగురు ఎమ్మెల్యేలు ?

సొంత గూటిలో సేద తీరేందుకు రంగం సిద్ధం

కాంగ్రెస్‌ను ఎండగడుతున్న దానం, బండ్ల


కేసీఆర్ కోసం జనం ఆశగా ఎదురు చూస్తున్నారు

బీఆర్ఎస్ సభ సక్సెస్ అవుతుందన్న దానం

తాను కాంగ్రెస్ కండువానే కప్పుకోలేదన్న బండ్ల

అదే బాటలో ప్రకాష్ గౌడ్, సంజయ్ కుమార్, గూడెం

రజతోత్సవ సభలో గులాబీ కండువా కప్పుకునే ఛాన్స్



వరంగల్ వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ సంచాలనాలకు వేదిక కానుందా? రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మారనుందా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఐదుగురు తిరిగి సొంత గూటిలో చేరేందుకు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించి కేటీఆర్, కేసీఆర్‌తో మంతనాలు జరిపినట్లు సమాచారం.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

అన్నీ అనుకున్నట్లు జరిగితే రజతోత్సవ సభా వేదికపైనే వీరైదుగురు మళ్ళీ గులాబీ కండువా కప్పుకోవడం లాంఛనమేనని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఇటీవల సదరు ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు ఈ చర్చలకు బలం చేకూరుస్తున్నాయి. కాంగ్రెస్‌లో ఇమడలేకపోవడంతో పాటు, ఇతరత్రా కారణాల వల్ల తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

2లో



# మేమంతా మీ వెంటే

బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని దాడులు చేయండి

పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలపండి.. సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వండి.. మేమంతా మీ వెంటే ఉంటాం

ప్రధాని మోదీని ఉద్దేశించి సీఎం రేవంత్

పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

మృతులకు నివాళి.. పాక్‌కు వ్యతిరేకంగా నినాదాలు

పాల్గొన్న మంత్రులు, మహేశ్‌గౌడ్, అసదుద్దీన్, అజహరుద్దీన్ తదితరులు

2లో

హైదరాబాద్: 'మోదీజీ.. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేయండి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)ను భారత్‌లో కలపండి. 1967, 1971లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు నాటి ప్రధాని ఇందిరా గాంధీ దీటైన జవాబు ఇచ్చారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారు. ప్రధానిగా మీరు ఇప్పుడు తీసుకొనే ఎలాంటి నిర్ణయానికైనా మా సంపూర్ణ మద్దతు ఉంటుంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాదులు పర్యాటకులను హతమార్చడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని పీపుల్స్‌ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీకి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.




2లో

## అపార్థం చేసుకోవద్దు.. రాజకీయాల్లోకి రండి

ప్రపంచ యువతకు భారత్ సమ్మిట్ పిలుపు

రాజకీయాల విషయంలో యువత సానుకూల నిర్ణయం తీసుకోవాలి

అసమానత, వృద్ధిలో అస్థిరత తదితర అంశాలపై దృష్టిపెట్టాలి

సమాజ భవిష్యత్తుకు పునాదులు వేయాలి

తొలిరోజు సదస్సులో కీలక అభిప్రాయాలు వెలువరించిన వక్తలు

# పాక్‌కు ఇక చుక్కలే

సింధూ, ఉపనదులపై నిర్మాణాలు

తక్షణం డ్యామ్‌ల సామర్థ్యం పెంపు

ఆ దిశగా మూడంచెల వ్యూహం



దశాబ్దాల నాటి సింధూ నదీజల ఒప్పందాన్ని పక్కన పెడుతూ భారత్ కొట్టిన దెబ్బతో ఆర్థికంగా పాకిస్తాన్ నడ్డి విరిగినట్టేనని చెబుతున్నారు. కొందరు చెబుతున్నట్టుగా దీని ప్రభావం పూర్తిస్థాయిలో కనిపించేందుకు దశాబ్దాలేమీ పట్టదని జల వనరుల నిపుణులు అంటున్నారు. పాక్‌పై తక్షణ ప్రభావం చూపేందుకు పలు మార్గాలున్నాయని వారు చెబుతున్నారు. దీన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. సింధూ నదిపై డ్యాముల సామర్థ్యాన్ని పెంచనున్నట్టు వెల్లడించాయి. అందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టనున్నట్టు పేర్కొన్నాయి.

2లో

## అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం

పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు

లాహోర్,(క్రైమ్ మిర్రర్): : తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన

## సూరీడు సుర్రు.. మీటర్ గిర్రు!

గ్రేటర్‌లో 40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు

గురువారం 4,170 మెగావాట్లకు చేరిన డిమాండ్

భారీగా పెరుగుతున్న గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగం




# కాంగ్రెస్‌కు బిగ్ ఝలక్!

(మొదటి పేజీ తరువాయి)

### రేవంత్‌కు దానం ఝలక్!

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన వ్యాఖ్యలతో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఝలక్ ఇచ్చారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ మొన్నటి వరకు గులాబీ పార్టీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు రూట్ మార్చేసి కేసీఆర్ మీద పాజిటివ్‌గా మాట్లాడటం మొదలుపెట్టారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలో నిర్వహించబోయే ఆ పార్టీ రజతోత్సవ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్‌ను చూడటానికి ప్రజలు ఆసక్తిగా ఉన్నారని, గులాబీ పార్టీ సభకు ప్రజల నుంచి భారీ స్థాయిలో స్పందన వచ్చే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతే కాకుండా కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై సీనియర్ ఐఏఎస్ అధికారిణి, తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్ చేసిన రీట్వీట్ వివాదంపై కూడా దానం నాగేందర్ స్పందించారు. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేయడంలో తప్పేమీ లేదని కితాబిచ్చారు. స్మిత వాస్తవాన్నే ట్వీట్ చేశారని దానం కుండబద్దలు కొట్టారు. ఈ రెండు విషయాల్లో దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఒకవైపు కేసీఆర్ సభపై దానం చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా, మరోవైపు స్మితా సబర్వాల్ ట్వీట్‌పై చేసిన కామెంట్స్ అధికార పార్టీకి సంకటంగా మారాయి.

### పార్టీ మారలేదంటున్న బండ్ల !

తాను పార్టీ మారలేదని, ముమ్మాటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనేనని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణమోహన్‌రెడ్డి ఇటీవల కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. అంతే కానీ తానెప్పుడూ, ఎక్కడా కాంగ్రెస్ కండువాను మెడలో వేసుకోలేదన్నారు. సొంత ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తే నష్టపోయేది చివరికి ప్రజలేనని బండ్ల వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో ఆయన యూటర్న్ తీసుకున్నట్లు సమాచారం. అయితే గతంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ ఆయన కూడా ఇటీవల కాంగ్రెస్ పార్టీపై ఘాటైన విమర్శలు చేశారు. గూడెం కూడా తిరిగి బీఆర్ఎస్ గూటిలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీరితో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడా తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు వరంగల్ వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ కండువా ఖాయం.

## పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

## మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పాక్‌కు ఇక చుక్కలే

జీలం తదితర సింధూ ఉపనదుల విషయంలో కూడా ఇదే వ్యూహం అమలవుతుందని తెలిపాయి. వీటితో పాటు కొత్తగా డ్యాములు తదితరాల నిర్మాణం వంటివి కూడా శరవేగంగా జరిపే యోచన ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే చినాబ్ బేసిన్‌లో పలు డ్యాములు, ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అవి పూర్తయ్యేందుకు ఐదేళ్ల దాకా పట్టవచ్చని అంచనా. తాజా పరిణామాల నేపథ్యంలో వాటన్నింటినీ శరవేగంగా పూర్తి చేయనున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తొమ్మిదేళ్ల సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం భారత్, పాక్ నడుమ 1960లో సింధూ జలాల ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పుకు పారే సట్లెజ్, బియాస్, రావి నదీ జలాలు భారత్‌కుబీ పశ్చిమానికి ప్రవహించే సింధు, జీలం, చీనాబ్ నదుల జలాలు పాక్‌కు చెందాయి. సింధూ జలాల్లో 20 శాతం భారత్‌కు, 80 శాతం పాక్‌కు దక్కేలా అంగీకారం కుదిరింది. ఆ ఒప్పందాన్ని పక్కన పెడుతున్నట్టు పాక్‌కు కేంద్రం లాంఛనంగా వర్తమానమిచ్చింది. కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఈ మేరకు పాక్ జల వనరుల శాఖ కార్యదర్శికి ఇప్పటికే లేఖ రాశారు. జమ్మూ కశ్మీర్‌ను లక్ష్యం చేసుకుని పాక్ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతోందని అందులో ఘాటుగా దుయ్యబట్టారు. “ఏ ఒప్పందానికైనా పరస్పర విశ్వాసమే పునాది.

## అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

**లాహోర్,(క్రైమ్ మిర్రర్)::** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు- బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు- జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు- సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ హస్తం ఉన్నట్లు- భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. అయితే ఉగ్రకుట్రలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా అభివర్ణించిన ఆయన అభాసు పాలయ్యాడు.

### ఐక్యంగా ఎదుర్కొందాం

ఉగ్రవాద దాడి జరిగిందని అన్నారు. కలిసి ఉంటున్న సోదరుల మధ్య గొడవలు పెట్టాలన్నదే ముష్కరుల ఉద్దేశమని ఆరోపించారు. ముష్కర మూకల కుట్రలను తిప్పికొట్టడానికి మనమంతా ఒక్కటై చేతులు కలపాలని సూచించారు. ఐక్యమత్యమే మన బలమని ఉద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించడానికి యావత్ దేశం ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ శుక్రవారం జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లోని సైనిక ఆసుపత్రిని సందర్శించారు. ఇక్కడ చికిత్స పొందుతున్న పహల్గాం ఉగ్రవాద దాడి బాధితుడిని పరామర్శించారు.



## సూరీడు సుర్రు.. మీటర్ గిర్రు!

హైదరాబాద్: భానుడు భగ్గుమంటున్నాడు. ఉదయం 10 గంటలకే సుర్రుమంటున్నాడు. ఎండలు మండిపోతుండటంతో గురువారం పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. కొద్ది రోజులుగా నగరంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో నమోదవుతోంది. 2024 మే 6న రికార్డు స్థాయిలో 4,352 మెగావాట్ల డిమాండ్ (90.68 మిలియన్ యూనిట్లు) నమోదు కాగా.. తాజాగా గురువారం 4,170 మెగావాట్లకు చేరింది. ఇది ఇలాగే కొనసాగితే మే ఒకటి నాటికి 4,500 మెగావాట్లకుపైగా డిమాండ్ వచ్చే అవకాశం లేకపోలేదని ఇంజినీర్లు ఆన్‌లోనే ఏసీలు, కూలర్లు గతంతో పోలిస్తే ప్రస్తుతం నగరవాసుల కొనుగోలు శక్తి పెరిగింది. రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఒకప్పుడు ధనవంతుల ఇళ్లలోనే కన్పించే ఏసీలు ప్రస్తుతం సామాన్య, మధ్య తరగతి నివాసాల్లోనూ అనివార్యమయ్యాయి. ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం అనేక మంది ఏసీలు, కూలర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. తయారీ కంపెనీలతో పాటు వివిధ ప్రైవేటు బ్యాంకులు జీరో పర్సంటేజీ లోన్లు మంజూరు చేస్తుండటంతో ఆర్థికంగా ఉన్నవారే కాదు.. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా వీటిని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఇంట్లోనూ ఎలక్ట్రానిక్ యంత్రాలు సాధారణమయ్యాయి.

## అపార్థం చేసుకోవద్దు.. రాజకీయాల్లోకి రండి

హైదరాబాద్: రాజకీయాలను యువత అపార్థం చేసుకోవద్దని, రాజకీయాలపై ఏవగింపు ధోరణితో కాకుండా సానుకూల దృక్పథంతో ఆలోచించి అవకాశాలను వెతుక్కోవడం ద్వారా సమాజ భవిష్యత్తుకు పునాదులు వేయాలని భారత్ సమ్మిట్%-%2025 పిలుపునిచ్చింది. అసమానత, వాతావరణ మార్పులు, వృద్ధిలో అస్థిరత అనే అంశాలపై దృష్టి సారించేందుకు యువత రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేసింది. ‘ఓటింగ్‌లో పాల్గొనడం, గళమెత్తడం, రాజకీయాల్లో చేరడం’ అనేవి నేటి యువతకు మార్గదర్శకాలుగా నిలవాలని కోరింది.యువజన కాంగ్రెస్ జాతీయ నాయకుడు కృష్ణ అళవారు సంధానకర్తగా శుక్రవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ‘యువత..రేపటి రాజకీయాలు’ అనే అంశంపై చర్చాగోష్టి జరిగింది. రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, పెద్దపల్లి ఎంపీ డాక్టర్ వంశీకృష్ణ, ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిలతో పాటు పలు దేశాలకు చెందిన ఉదయ్‌భాను చిబ్, అరెనా విలియమ్స్, లినేశ్‌సెల్యు అందాన్, మెరీనా హే, జేమ్స్ స్టీవ్ సెరానో, జీసస్ తాపియాలు ప్యానలిస్టులుగా వ్యవహరించిన ఈ గోష్టి పలు కీలక అభిప్రాయాలకు వేదికయింది.

# మేమంతా మీ వెంటే

(మొదటి పేజీ తరువాయి)

‘పహల్గాంలో భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంది. ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేపట్టే ప్రతి చర్యకూ మద్దతు పలికేందుకు మేం సిద్ధంగా ఉన్నాం’అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 140 కోట్ల మంది భారతీయులంతా ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రధానిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ‘ఉగ్రదాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుభూతి తెలుపుతున్నాం. ఆ కుటుంబాలకు అందరం అండగా నిలబడి మనోస్థైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నాం’అని రేవంత్ అన్నారు. ఇందిరాగాంధీ ఒక్క దెబ్బతో పాకిస్తాన్‌ను పాకిస్తాన్, బంగ్లాదేశ్ అని రెండు ముక్కలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్‌పేయ్ దుర్గామాతతో పోల్చారని పేర్కొన్నారు. ‘మోదీజీ.. మీరు దుర్గామాత భక్తులు. ఇందిరను ఆదర్శంగా తీసుకొని ఉగ్రవాదులపై దాడులు నిర్వహించాలని కోరారు.

**కొవ్వొత్తుల ప్రదర్శన...**

పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మాజీ ఎంపీలు అజహరుద్దీన్, సల్మాన్ ఖుర్షీద్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కాలే యాదయ్య, రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు విజయశాంతి, సలహాదారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉగ్ర దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. భారత్ సమ్మిట్%-%2025 అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి హైదరాబాద్ విచ్చేసిన ప్రతినిధులు సైతం ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ జెండాలు పట్టుకొని భారత్ మాతాకి జై అంటూ ముందుకు సాగారు.







# ముదురుతున్న ఎండలు

## గ్రామాల్లో మంచినీటి సమస్యలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వేసవి కాలం ముదరడంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయి. చాలీచాలని నీటితో కాలం నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు అదనంగా కరెంటు కోతలతో ఏ రోజు నీరు వస్తుందో తెలియని పరిస్థితి. గ్రామాల ప్రజల దాహార్తి తీర్చే నిర్వహణ తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఆయా ప్రాంతాల్లో తరచూ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీల వల్ల కొన్ని గ్రామాలకు నీటి సరఫరా జరగడంలేదు. గత నెల రోజులుగా కరెంటు కోతలతో నీటి ఇబ్బందులు మరింత పెరిగాయి. కొన్ని గ్రామాలకు రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోంది. కొన్నిచోట్ల కాంట్రాక్టు సిబ్బందికి ఎనిమిది నెలలుగా జీతాలు లేక ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు లక్షలు వెచ్చించి ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసుకున్నా కరెంటు కోతలతో ప్రయోజనం లేకుండా పోయింది. మండు వేసవిలో గ్రామాల తాగునీటి సరఫరా భారంఆ మారుతోంది. అత్యవసర సేవల్లో ఉన్న తాగునీటి సరఫరా విషయంలో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

## సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అ ది , క ా రి గా వ్యవహరించారు.



# జబులు నింపుకునేందుకే కాళేశ్వరం

## వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు

## బీఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.





# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

## ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు

## యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు

**సిద్దిపేట,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శు భాకాంక్షలు.



# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

## హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం

## ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మల్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర



వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# మధుసూధన్ రావు కుటుంబ సభ్యులకు పరామర్శ

## తన గుండె చెదరిందనన్న నటి అనన్య నాగళ్ల

**నెల్లూరు,(క్రైమ్ మిర్రర్):** సినిమా పరిశ్రమనుంచి పవన్ తప్ప ఎవ్వరూ పహల్గామ్ బాధితుల ఇళ్లకు వెళ్లలేదు. కానీ, హీరోయిన్ అనన్య నాగళ్ల మాత్రం నెల్లూరు కావలిలో ఉన్న మధుసూదనరావు ఇంటికి వెళ్లింది. మధుసూదనరావు కుటుంబసభ్యుల్ని పరామర్శించింది. మధుసూదనరావు పార్థివదేహానికి నివాళులు అర్పించింది. అనంతరం అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడింది. మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత అక్కడినుంచి వచ్చేసింది. గురువారం ఇందుకు సంబంధించి తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో పహల్గామ్ ఘటన గురించి చెబుతూ ఎమోషనల్ అయింది. పహల్గామ్ సంఘటన నాకెంతో బాధను కలిగించింది. ఈ రోజు నేను ఒక ఈవెంట్ కోసం నెల్లూరుకి వచ్చాను. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వ్యక్తి నెల్లూరు పక్కన కావలి అని తెలుసుకొని చూసేందుకు వచ్చాను. మతం పేరు తెలుసుకుని మరీ



చంపేయడాన్ని నేను తీసుకోలేకపోతున్నాను. మధుసూదనరావు గారి ఆత్మకు శాంతి కలగాలి. వారి కుటు-ంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలి. భారత యువతగా మనం ఇలాంటి ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు మన ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటు-న్నాను' అని పేర్కొన్నారు. నివాళులు అర్పిస్తున్న ఫొటోను, మీడియాతో మాట్లాడుతున్న ఫొటోను కూడా పోస్టులో షేర్ చేశారు.

# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

## అన్నదాతల్లో అకాల వర్షాల భయం

**సిద్దిపేట,(క్రైమ్ మిర్రర్):** జిల్లావ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పలుచోట్ల కేంద్రాలను ప్రారంభించారు. కాగా ఇప్పుడిప్పుడే కోతలు మొదలై ధాన్యం నిల్వలు కల్లాలకు చేరుకుంటున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిరానున్న నేపథ్యంలో సంబంధిత యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు సైతం చేపడుతోంది.



ధాన్యాన్ని పకడ్బందీగా కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో ఇప్పటి వరకు గోనెసంచులు పూర్తిస్థాయిలో చేరుకోలేదు. దీంతో పాటు ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కాగానే ఈ కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలో భద్రపర్చేందు కోసం తగిన సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం ఇబ్బందులకు కారణం కానుందంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం వేర్ హౌజింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని గోదాములు మొన్నటి ఖరీఫ్ పంటలతో నిండిపోయి ఉన్నాయి. అయితే ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వచేయడం కష్టతరం కాబోతుందంటున్నారు. ప్రస్తుతం గోదాముల కొరత, గోనెసంచుల కొరత వరిధాన్యం కొనుగోలు పక్రియను ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందంటున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లను చేపట్టారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయశాఖతో పాటు మార్కెటింగ్‌శాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలు సమిష్టిగా ధాన్యం కొనుగోళ్ల వ్యవహారాన్ని పరిశీలించ నున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. కాగా ధాన్యం కొనుగోలు వ్యవహారంతో గోనెసంచులు, గోదాముల కొరత కొనుగోలు పక్రియపై ప్రభావం చూపే ప్రభావం ఉండదంటున్నారు. ఈ క్రమంలో అకాల వర్షాలు కురుస్తుండడం రైతాంగాన్ని బెంబేలెత్తిస్తోంది. ఒక రోజు ఎండ తీవ్రత పెరగడం, మరో రోజు వర్షం కురియడం, వాతావరణం చల్లబడడం లాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ధాన్యాన్ని ఆరబెట్టే విషయంలో ఆందోళనకు లోనవుతు న్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏ నిమిషం ఏం జరుగుతుందోనంటూ భయపడుతున్నారు.. త్వరగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అవసరమైన కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని మంత్రి పొన్నం తెలిపారు.. రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చివరి గింజ కొనే వరకు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

## ఎడిటోరియల్



# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

### పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు

### హఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు

నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు– ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్–పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ వివానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు–తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హాషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.



# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

**భా**రత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశత్రువుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ–రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది

అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైపుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

## స్థూలకాయం కూడా జబ్బే

### దాంతో గుండెపోటుకు అవకాశం

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): స్థూలకాయుల్లోనే గుండెపోట్లు అధికమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనిని గుర్తించి సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబ కాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు.

# న్యూయార్క్ టైమ్స్ పైత్యం

## పహల్గాం వార్త ప్రజెంటేషన్‌లో తప్పిదం

## తీవ్రంగా తప్పపట్టిన అమెరికన్ ప్రభుత్వం



**ప**హల్గాం ఉగ్రదాడిపై అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కవరేజీని అక్కడి ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ–మెజార్టీ' ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. వాస్తవానికి ఆ పత్రిక ప్రచురించిన పహల్గాం ఘటన వార్తలో.. దాడి చేసిన వారిని 'టెర్రరిస్టు'లుగా కాకుండా తప్పుదోవ పట్టించేలా 'మిలిటెంట్లు'గా చిత్రీకరిస్తూ శీర్షికను పెట్టింది. అంతేకాదు వార్తలో కూడా మిలి–టె–ంట్లు–, గన్‌మెన్‌లు అని రాసుకొచ్చింది. అలాగే ఇది ఓ సాధారణ కాల్పుల ఘటనలా రాసింది. ఈ వార్త క్లిప్పింగ్‌ను ఎర్రటి అక్షరాలతో సరిచేసిన 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ–మెజార్టీ' ఎక్స్‌లో పోస్టు చేసింది. హేయ్ న్యూయార్క్ టైమ్స్. నీకోసం ఈ తప్పు మేము సరిచేశాము. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది 'ఉగ్రదాడి'. ఏది ఏమైనప్పటికీ భారత్ లేదా ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదం విషయానికి వచ్చేసరికి న్యూయార్క్ టైమ్స్ నిజాలను మాయం చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇదిలావుంటేభారత్‌పై అమెరికా విదేశాంగశాఖను ప్రశ్నించి.. ఏదైనా వ్యాఖ్యలు చేయిద్దామని ప్రయత్నించిన పాక్ జర్నలిస్టుకు భంగపాటు ఎదురైంది. దీనికితోడు పహల్గాం దాడి విషయంలో వాషింగ్టన్ న్యూఢిల్లీకి ఎంత అండగా ఉందో చెప్పే ఘటన మరొకటి చోటు–చేసుకొంది. భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొనడంపై అమెరికా విదేశాంగ ప్రతినిధి టామ్మీ బ్రూస్‌ను ఓ పాక్ జర్నలిస్టు అడిగాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. నేను దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయను. మనం ఇంకో సబ్జెక్టు మాట్లాడుకుందాం. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్, మంత్రి మార్కో రూబియో మాట్లాడారు. అందుకే ఆ విషయంపై నేను మాట్లాడను. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తాను. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తాను. ఈ హీనమైన దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని కోరుకుంటాను అని పేర్కొన్నారు. ఇక ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని భావిస్తున్నారా.. ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తారా అన్న ప్రశ్నలకు కూడా ఆమె స్పందించారు. పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు మనం చూస్తున్నాం. వాటిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాం. జమ్మూకశ్మీర్‌పై ఎటువంటి పొజిషన్ తీసుకోలేదని వ్యాఖ్యానించారు. ఈ దాడిపై తన సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ తొలిరోజే పోస్టు చేశారు. కశ్మీర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుంది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. ప్రధాని మోదీ, భారత ప్రజలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 26-4-2025


# తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోని కూకట్ పల్లి ఎమ్మెల్యే

## 23 ఏళ్ల ఉద్యమ సేవకు ప్రత్యక్ష అవమానం.. రాజేంద్ర కుమార్ గుండమల్ల ఆవేదన



**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2004 నుంచి 2023 వరకూ పార్టీ కోసం శ్రమించిన నన్ను నా నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్చిపోయారు అని మాజీ ఉద్యమకారుడు, పాత కూకట్ పల్లి నివాసితుడు రాజేంద్ర కుమార్ గుండమల్ల ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియా కి పత్రికా ప్రకటన విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితిలో 19 సంవత్సరాలపాటు సేవలందించిన తాను చిన్న కార్యకర్తగా ప్రారంభించి 2018లో కొంగరకలాన్‌లో జరిగిన ప్రగతి నివేదన సభ విజయవంతం అయిన నేపథ్యంలో, అదే ఏడాది సెప్టెంబర్ 4న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార నివాసంలో, మంత్రి కేటీఆర్‌తో కలిసి భోజనం చేసిన స్థాయికి ఎదిగానని ఆయన గుర్తు చేశారు. కానీ, ఉద్యమ సమయంలో జై తెలంగాణ అనే నినాదాన్ని కూడ పలకనివారు, తెలంగాణ విభజనను వ్యతిరేకించిన వారు కూకట్ పల్లి నియోజకవర్గానికి నాయకులవడమంటే ఇదే విచిత్రమని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మాధవరం కృష్ణారావు తెలంగాణ ఉద్యమం సమయంలో సమైక్యాంధ్ర శక్తులకు మద్దతు ఇచ్చారని, కానీ ఇప్పుడు ఉద్యమ వీడియోల్లో తన ఫోటో పెట్టుకొని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో మొత్తం 9 డివిజన్లు ఉన్నా, కేవలం బాలానగర్ డివిజన్ నుంచే ఒక ఉద్యమకారుడికి మాత్రమే కార్పొరేటర్ టికెట్ ఇవ్వడాన్ని గుండమల్ల రాజేంద్ర కుమార్ తప్పుపట్టారు. మిగిలిన డివిజన్లలో ఉద్యమ సైనికులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారులకు పార్టీ పదవులు, నామినేషన్ పదవులు ఇవ్వడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

**బావమరిది టికెట్.. వ్యాపారదారికి ప్రాధాన్యత:** కూకట్ పల్లి డివిజన్‌లో ఉద్యమం లో భాగం కాని వ్యాపారవేత్త అయిన తన బావమరిది కే కార్పొరేటర్ టికెట్ ఇచ్చి గెలిపించుకోవడమంటే ప్రజా సంక్షేమం కన్నా కుటుంబ రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు భావించాలన్నారు.

**ఇప్పుడు ఉద్యమ వీడియోలతో నాటకం:** ఉద్యమం సమయంలో తెలంగాణ ఉద్యమానికి ప్రత్యర్థిగా ఉన్న ఎమ్మెల్యే ఇప్పుడు సోషల్ మీడియాల్లో ఉద్యమ వీడియోలు పోస్ట్ చేసి, అందులో తన ఫోటోలు జోడించి సెంటిమెంట్ క్యాచ్ చేసుకోవడం రాజకీయ వంచనగా అభివర్ణించారు. ప్రజల కళ్లను మాయచేసే ప్రయత్నాలేవి దీర్ఘకాలం సాగవని హెచ్చరించారు.

ఉద్యమానికి నిజంగా సేవ చేసినవారిని గుర్తించని రాజకీయ వ్యవస్థపై నిరాశ చెందుతున్నా. కానీ న్యాయమైన పోరాటం మాత్రం ఆగదన్నారు. తెలంగాణ ప్రజలు ఇలాంటి దొరల అసలైన స్వరూపాన్ని గుర్తించే రోజు దగ్గరలో ఉందిని గుండమల్ల రాజేంద్ర కుమార్ పునరుద్ఘాటించారు.

# భవిష్యత్తు తరాల కోసం నిర్మించే ప్రాజెక్టు నాణ్యతతో నిర్మించాలి

### అధికారుల పర్యవేక్షణలో ప్రాజెక్టు పనులు జరగాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి



క్రైమ్ మిర్రర్, నాంపల్లి: లక్ష్మణాపురం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత లేదని అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనుల్లో జాప్యం జరుగుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలో లక్ష్మణాపురం ప్రాజెక్టు పనుల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంటల్ అధికారులు జేఈ, డిఈ, ఎఈ ల పర్యవేక్షణ లేదని, పనులలో నాణ్యత లేదన్నారు. ముందు తరాల కోసం నిర్మించే ఈ ప్రాజెక్టు పనులు నాణ్యతతో నిర్మించకుండా ,పర్యవేక్షణ లేకుండా పనులు జరుగుతున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టు పనులు పర్యవేక్షణ చేసి అధికారులపై తగు చర్యలు తీసుకొని బిల్లు ఆపేయాలని డిమాండ్ చేశారు. వీరి వెంట సిపిఐ మండల పార్టీ కార్యదర్శి సుదనబోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరిపాక వెంకటయ్య నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, అగ్గిరాజు, దశరథ, గుడ్డేటి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సుమిత్రానగర్ రాందేవ్ బస్ స్టాప్ లో అన్ని బస్సులు ఆగకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు

### డిపో మేనేజర్ కి వినతి పత్రం అందించిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి సుమిత్ర నగర్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆగకపోవడం వలన విద్యార్థులు చాలా ఇక్కట్లకు గురవుతున్నారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి ప్రగతి మహిళా కళాశాల యజమాన్యం, కాలేజీ విద్యార్థులు సుమిత్ర నగర్ రాందేవ్ బస్ స్టాప్ లలో అన్ని బస్సులు ఆగటం లేదని తెలిపారు. దీనికి స్పందించి జె పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి కి లెటర్ ఇచ్చారు. మేనేజర్ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి వెంటనే ఈ రెండు బస్టాపుల్లో బస్సులు నిలుపేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. మేనేజర్ హరి ఎమ్మెల్యే కి సార్ వీలైనంత త్వరలోనే అన్ని బస్సులకు సుమిత్ర నగర్ లో బస్ స్టాప్ పులు అరేంజ్ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి వి తాండవ కృష్ణ జి నర్సింగరావు తదితరులు పాల్గొని మేనేజర్ కి మెమరండం అందజేశారు.

# బస్తి సమస్యలను తక్షణం పరిష్కరింప చేస్తా

### పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి



కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నెలకొని ఉన్న ప్రతి సమస్యను స్థానిక ఎమ్మెల్యే ఆడకేపూడి గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తీలోని బి.బ్లాక్ రోడ్ నెంబర్ 1, 2 లలో భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనులు, అదే విధంగా సి.బ్లాక్ రోడ్ నెంబర్ 5 లో మంచినీటి కొరత ఏర్పడడంతో శుక్రవారం సంబంధిత అధికారులకు సమస్యను వివరించగా వారు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. త్వరలోనే భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను, మంచినీటి సమస్యను పరిష్కరింప చేస్తామని బస్తి వాసుల సమక్షంలో తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారి సతీష్ తో పాటుగా రవీందర్ రెడ్డి, చింటూ, బస్తీ నేతలు ఆడెపు ప్రభాకర్, ప్రకాష్, నరసింహా, బాల, టీవీ నరసింహా, రాజేందర్, రమేష్, మనోజ్, సుబ్బారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమస్యలు ఉత్పన్నం కాకుండా చూస్తా

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ట్రైల్స్ విల్లాస్, వాగుకి అనుకోని ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఆయనను కలిసి వాగు నుంచి వస్తున్న డ్రైనేజీ వాసన వల్ల కలిగే ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టిసారిస్తానన్నారు. మున్సిపల్ కమీషనర్‌కు సమస్యపైసమీక్షించాలని సూచించడం జరుగుతుందన్నారు. ప్రణాళిక రూపొందించి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, శ్రవణ్ కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జెండా చేతపట్టు...రజతోత్సవ సభ బాట పట్టు

### ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రండి

### కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ జెండాకు వందనం సమర్పించి వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ "రజతోత్సవ సభ " కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు, బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జనసమీకరణ, బస్సుల రూట్ మ్యాప్ కో ఆర్డినేషన్ చేయడం కోసం సతీష్ అరోరా, డివిజన్లు కు ఓల్డ్ బోయినపల్లి - భోగాది దినేష్ నాయుడు, బాలానగర్ - టి. వీరాంజనేయ చారి, బొట్టు విష్ణు, ఫతేనగర్ - మొలుగు తిరుపతి రావు, శ్రీనివాస్, మూసాపేట - ఇ సర్వేశ్వరరావు (నాని), అల్లాపూర్ - రావెల్ షా, బాలాజీనగర్ - పాతూరి గోపి, కె పి హెచ్ బీ - జన్ను సాయి శ్రీనివాస్, కూకట్ పల్లి - బి సురేష్ కుమార్, బేగంపేట - రాధాకృష్ణ లను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ వనపర్తి జిల్లా క్రషర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి.....:** కాశ్మీర్లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ వనపర్తి జిల్లా క్రషర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.కాశ్మీర్లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో క్రషర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నికల్ కాలేజీ దగ్గర నుండి ఆర్డిఓ ఆఫీస్ మీదుగా రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి క్యాండిల్ వెలిగించి మౌనం పాటించారు. పహల్గాం ఘటనను ఖండిస్తూ ర్యాలీ చేపట్టి నఈ సందర్భంగా ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు. అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియచేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్రం లో వివిధ మండలాల వ్యాపారస్తులు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి .మురళీమోహన్ రెడ్డి. సబిరెడ్డి వెంకటరెడ్డి. సత్య శిలారెడ్డి. ధనుంజయ్. శేఖర్. సురేష్. తిరుపతి. నరసింహయ్య. రామ్మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం వాహనాలను తనిఖీ చేయాలి

### జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాంపతి




వాజేడు, ఏప్రిల్ 25,(క్రైమ్ మిర్రర్ న్యూస్): ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి తెలంగాణలోకి వచ్చే వరి ధాన్యం వాహనాలను ఆపి తనిఖీ చేయాలని ములుగు జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బి.రాంపతి అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామం వద్దగల అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాన్ని(చెక్ పోస్ట్) జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ప్రారంభించి, చత్తీస్ ఘడ్ నుండి వచ్చే వరి ధాన్యం వాహనాలతో పాటు, స్థానిక వరి ధాన్యం వాహన వివరాలు తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఏటూరునాగారం సివిల్ సప్లై నయాబ్ తహసిల్దార్, సీనియర్ సహాయకులు సమ్మయ్య, జూనియర్ సహాయకులు నాగరాజు, మూర్తి, ఉదయ, తదితరులు ఉన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# లిఫ్ట్ ఇస్తామంటూ...బంగారం చోరీ...!

**బంగారంతో పరారైన కేసును చేదించిన సీసీఎస్,నవాబ్ పేట్ పోలీసులు...!**

**ముఠా సభ్యుల ఏ -1,ఏ -9,ఏ-10,ఏ -11 పట్టుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు..!**

**వివరాలు వెల్లడించిన నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్...!**

**కేసును చేదించిన సిసిఎస్ సీఐ బలవంతయ్యను,నవాబుపేట అరుణ్ కుమార్ ను అభినందించిన ఎస్పీ నారాయణరెడ్డి...!**






**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కుటుంబం సమేతంగా కానుపిస్తూ కారులో వచ్చి కమ్మని మాటలతో మీ ఊరిలో దింపుతాం కారు ఎక్కండి అని అపరిచిత వ్యక్తులకు సంబంధించిన వాహనంలో ఎక్కించుకొని మెడలో ఉన్న బంగారాన్ని దోచుకొని పరారైన కేసును సిసిఎస్,నవాబుపేట పోలీసులు చేపించారు.నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గత సంవత్సరం ఆగస్టు రెండవ తేదీన నవాబుపేట మండలం మీనేపల్లి కలాన్ గ్రామానికి చెందిన శిలాపురం మహేశ్వరి(అనూష) తన తల్లి గారి స్వగ్రామం కేసారం వెళ్లి తిరిగి మేనేపల్లి కలర్ గ్రామానికి బస్సులో వచ్చి గేట్ వనంపల్లి గేట్ పై తన కూతురు మహర్షి తల్లి కాంతమ్మతో దిగింది. అదే సమయంలో వికారాబాద్ వైపు నుండి గుర్తుతెలియని ఈట్టిక కారు వచ్చినా ముగ్గురు మహిళలు,ఇద్దరు పురుషులు, ఇద్దరు చిన్నపిల్లలు మేము మీ గ్రామం అయితే వెళ్తున్నామని మిమ్మల్ని కూడా మీ గ్రామంలో దింపుతాము కార్యక్రమని ఎక్కించుకొని వెనకాల ఉన్న మహేశ్వరుని సీటు బెల్టు పెట్టుకోమని చెప్పి కారులో మహిళ మాయమాటలు చెబుతూ సీటు బెట్టు పెడుతూ మెడలో ఉన్నటువంటి మూడున్నర తులాల పుస్తెలతాడు (బంగారాన్ని) దొంగలించారు. వారిని మాదారం పరిసర ప్రాంతంలో వదిలేసి కారులో దుండగులు పరారయ్యారు. ఇట్టి ఘటనపై బాధితురాలు శీలపురం మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై భరత్ భూషణ్,రైటర్ రమేష్ కేసు నమోదు చేశారు.ఇట్టి కేసులో భాగంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాలతో సిసిఎస్ సీఐ బలవంతయ్య ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పాడి నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్,సిబ్బంది మహారాష్ట్ర,పూణే వంటి ప్రాంతాల్లో తలదాచుకున్న దొంగల ముఠా సభ్యుల్లో ఏ-1సురాజ్ సందన్ కాతీ గ్రామం కుంచారి సరోల్,తుల్జాపూర్ తహసిల్ దారాషివ్ ( ఉస్మాన్ బాత్ ) మహారాష్ట్ర ఏ -9 మచ్చింద్ర చిచాన్ కర్ (52) వృతి గోల్డ్ స్మిత్ ( కృణల్ జువెలర్స్ ) గ్రామం వెస్ట్ మంగల్ వర్పిత్,మోహన్ ఘర్ పాలికాదాన్ ఖానా జనాల్ సోలాపూర్ మహారాష్ట్ర.ఏ -10 తన్ఫిర్ ఫరూక్ పటనేకర్ గోల్డ్ స్మిత్ గ్రామం వెస్ట్ మంగల్ వర్పిత్ మండలం సోలాపూర్ రాష్ట్రం మహారాష్ట్ర.ఏ -11. రవిరాజ్ వినమ్ కుమార్ కోరే వృతి గోల్డ్ స్మిత్ (కుషల్ జువెలర్స్ )గ్రామం పూర్వమంగల్సర్ పేట్ జిల్లా సోలాపూర్ రాష్ట్రం మహారాష్ట్ర అనే నలుగురు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఇట్టి కేసును చేదించి ఫిర్యాదురాలుకు సంబంధించిన సొత్తును రికవరీ చేసినట్లు చెప్పారు.అపరిచిత వ్యక్తులకు సంబంధించిన వాహనాలు ఎక్కడం ప్రమాదకరమని ఇలాంటి ఘటనలో జరగకుండా జాగ్రత్త పాటించాలని నవాబుపేట మండల ప్రజలకు ఎస్సై అరుణ్ కుమార్ తెలియజేశారు.ఇట్టి కేసులో పూర్తిస్థాయి దర్యాప్తు చేసి దొంగల ముఠాను పట్టుకున్న సిసిఎస్ సిఐ బలవంతయ్యను నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్, సిబ్బందిని ఎస్పీ నారాయణరెడ్డి అభినందించారు.

## ఈ నెల 27న వాడవాడల గులాబీ జెండాలు ఎగరవేయాలి

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ**

**ఛలో వరంగల్ సభకు భారీగా తరలివెళదాం**



గండిపేట్(క్రైం మిర్రర్): ఈ నెల 27న ఉదయానే గులాబీ జెండాలు ఎగరవేసి వరంగల్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలందరం కలిసి తరలివెళదామని మెలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 ఆదివారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కలిసి ఉదయానే గులాబీ జెండాలు ఎగరవేయాలన్నారు. జెండాలు ఎగరవేసిన తదుపరి వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్షగా నిలిచేది ఎప్పటికి బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా కేసిఆర్‌యే అని అన్నారు. ఇందుకు వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు తరలిరావాలని కోరారు. ఇప్పటికే సభకు వెళ్లేందుకు ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాయకులను కలుపుకోని అందరూ సభకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుంది

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నోముల రాముయాదవ్**



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం త్వరలోనే రానుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నోముల రాముయాదవ్ అన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సంసిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు శాపంగా మారిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెలరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ముప్పుతిప్పలు పెడుతుందన్నారు. కేవలం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టి ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ప్రజలు ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ మోసాలను గుర్తించారన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ నెల 27న వరంగల్ జరిగే బీఆర్ఎస్‌రజతోత్సవ సభకు ఇంతకు ముందు ఎన్నడు లేనంత స్థాయిలో ప్రజాసమీకరణ చేసి సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున సభకు తరలివెళ్తున్నామన్నారు. భారీ ర్యాలీగా అందరం కలిసికట్టుగా సభకు తరలివెళ్లి విజయవంతం చేసేందుకు తమవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తామన్నారు.

## బిటి రోడ్డు పనులు పరిశీలన



మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల పరిధిలోని నల్లగొండ అడ్డరోడ్డు నుండి గుండ్లోరిగూడెం గ్రామం వరకు 1 .5 కిమి, ఒక కోటి 15 లక్షల రూపాయలతో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బిటి రోడ్డు వేయడం జరిగింది.పంచాయతీరాజ్ డీఈఈ నాగేశ్వర్ రావ్, ఏఈ సతీష్ రెడ్డి, నాణ్యత పనులను పరిశీలించారు..కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి నాగరాజు,సింగం నరసింహ,దండు దుర్గయ్య,మధుసూదన్ రెడ్డి,శ్రీశైలం పాల్గొన్నారు.

# వర్సిటీతో బిట్స్ పిలానీ అవగాహన ఒప్పందం



గండిపేట్(క్రైం మిర్రర్): వ్యవసాయంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యావసయ విశ్వవిద్యాలవయం, బిట్స్ పిలానిల మధ్య శుక్రవారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని అగ్రిహబ్‌లో జరిగిన కార్యక్రమంలో పీజేటీఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లాస్ జానయ్య, బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి.రాంగోపాల్‌రావు సమక్షంలో అవగాహన ఒప్పందం పత్రాలపై ఇరుసంస్థల అధికారులు సంతకాలు చేశారు. పరస్పరం ఒప్పంద పత్రాల్ని మార్చుకున్నారు. ఈ రెండు ప్రతిష్టాత్మకమైన సంస్థల మధ్య జరిగిన ఈ అవగాహన ఒప్పంద సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టుల రూపకల్పనకు, పీహెచ్‌డి విద్యార్థులకు పరిశోధన సలహాలు ఇవ్వడానికి దోహదం చేస్తుందని బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి.రాంగోపాల్‌రావు అన్నారు. ఇరు సంస్థల శాస్త్రవేత్తలు కలిసి నాణ్యమైన పరిశోధనా పత్రాలు ప్రచురించడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. దుబాయ్‌తో పాటు దేశంలోని నాలుగు చోట్ల బిట్స్ క్యాంపస్‌లు ఉన్నాయని, అందులో ప్రతి ఏటా సుమారు 600 మంది పీహెచ్‌డీలో ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. దేశంలోనే మూడవ అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టార్టప్ నెట్వర్క్ బిట్స్ పిలానీ సంస్థకు ఉందని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ పరిజ్ఞానం(హార్డ్‌వేర్), బిట్స్ పిలానిలోని సాఫ్ట్‌వేర్ కలిసే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు ఉపకులపతి జానయ్య తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా పత్తి, వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటల సాగుకి ఉపయోగపడే అగ్రి రోబోల రూపకల్న జరగాలని జానయ్య ఆకాంక్షించారు. పరిశోధనా సంచాకులు డాక్టర్ బలరాం అవగాహన ఒప్పందం ముఖ్య లక్ష్యాల గుర్తించి సమావేశంలో వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్, బిట్స్‌ఫిలాని డీన్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డాక్టర్ సంకేత్‌గోయల్, పీజేటీఏయూ అంతర్జాతీయ కార్యక్రమాల సంచాలకులు డాక్టర్ రాములు, డిజిటల్ అగ్రికల్చర్ సంచాలకులు డాక్టర్ బాలాజీనాయక్, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనంతనాగ్ ఉగ్రదాడిపై మైలర్ దేవ్‌పల్లిలో శాంతియుత నిరసన

**ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం, దేశభక్తి నినాదాలు మార్మోగిన బాబుల్ రెడ్డి నగర్**





గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం సమీప బైనారస్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి దేశ ప్రజల మనసును కలిచివేసింది. ఈ ఘటనపై నిరసనగా, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్, బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో శుక్రవారం స్థానిక యువత, పెద్దలు, నాయకులు పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేయగా, దేశభక్తి నినాదాలతో ప్రాంతమంతా మార్మోగింది. మైనర్ లైట్లు వెలిగిస్తూ దేశానికి మద్దతుగా యువత ముందుకు వచ్చింది. వందలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు భాగస్వాములయ్యారు. వక్తలు మాట్లాడుతూ... ఇటువంటి దాడులు దేశ శాంతి స్థితిని భంగపరచే కుట్రలు అని పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యంగా నిలిచి, దేశ భద్రతను కాపాడటంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఉగ్ర మూలాలను చెరపాలి అని వక్తలు హితవు పలికారు......




## ఉగ్రమూకలకు ఉరిశిక్ష వేయాలి...!

**ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు..!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరమని ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు అన్నారు.శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడారు.జమ్మూ కాశ్మీర్లో అమాయక పర్యటకుల పై కాల్పులు జరిపి అత్యంత దారుణంగా హతమార్చిన ఉగ్రమూకలకు ఉరిశిక్ష వేయాలని ప్రభుత్వాని కోరారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.ఉగ్రదాడిలో గాయపడిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.భవిష్యత్‌లో ఇలాంటి ఘనటలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం,ఇద్దరు స్నేహితులు మృతి

## శోకసంద్రంలో మునిగిపోయిన ఉకోండి గ్రామస్థులు





మునుగోడు క్రైమ్ మిర్రర్ : కరెంట్ స్థంభాని ఢీకొట్టి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మునుగోడు మండల పరిధిలోని ఊకోండి గ్రామములో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది..వివరాల్లోకి వెళితే మునుగోడు మండల పరిధిలోని ఉకొండి గ్రామానికి చెందిన బింగి మత్స్యగిరి తండ్రి యాదయ్య,మర్రి శివ కుమార్ తండ్రి నరసింహ అనే ఇద్దరు (స్నేహితులు) యువకులు గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కరెంట్ స్థంభానికి ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు..

# ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు.నిన్న ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చిన ప్రస్తుతం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఉద్యోగులు ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని ధోరణిలో ఉన్నా కూడా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం ఉద్యోగ సంఘాల సమస్యల పరిష్కరించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని ఇప్పటివరకు కేబినెట్ సబ్ కమిటీ ఉద్యోగస్తులతో సమావేశం నిర్వహించలేదని వారు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలను దఫాల వారీగా చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ ఉపాధ్యాయ సంఘం నాయకులు షేక్ రంజాన్ ఎలమద్ది వెంకటేశ్వర్లు మోదుగు వేలాద్రి కోటపాటి రుక్మారావు వివిధ విభాగాల ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాను క్షేత్రస్థాయి పరిశీలన

**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** మండల పరిధిలోని ఎడవెల్లిలో శుక్రవారం అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అర్హులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పి.సునీత మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఆయన లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అర్హులను గుర్తించడం జరుగుతుందని, ప్రభుత్వ నియమాలను అనుసరించి నిజమైన లబ్ధిదారులకే పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాలకు ఉపాధి హామీలో పెద్దపీట

### ఉపాధి పనులు కూలీలకు ఆసరా- రైతులకు ఊరట



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న పనులతో కూలీలకు ఉపాధి లభించడం తో పాటు రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి ఉన్న రోడ్లను బాగు చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రహదారుల పనులతో పాటు రైతులకు మామిడి తోటల పెంపకానికి సంబంధించి గుంటలను, చేపల పెంపకానికి చేరువుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో కూలీలకు పనులు లబించటంతో ఉపాధి దొరకటంతో పాటు రైతులకు మేలు కలగడంతో హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఫ్లైఓవర్ పనుల పరిశీలన ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కై పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద పనులను పరిశీలించి రహదారి పైన వచ్చే వాహనదారులకు మరియు పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సులువుగా వెళ్ళే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని ఎన్ హెచ్ ఎ ఐ,



మునిసిపల్ అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సీఐ నాగరాజు, ఎస్. ఐ ధర్మ తదితరులున్నారు.

# విద్యలో వికసించిన కుసుమం..



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):-** కృషి ఉంటే మనుషులు ఏదైనా సాధించవచ్చు అనే పదానికి అర్థంగా నిలిచింది అనిమల్ల నందిని.. తల్లి అంజమ్మ, తండ్రి వెంకటయ్య ల గారాల పట్టి ఇంటర్ ఫలితాలలో తనకంటూ ఒక ప్రతిభను కనబరిచింది.. తండ్రి ఆటో డ్రైవర్, తల్లి కుట్టు మిషన్ తో పూట గడుస్తున్న ఆ కుటుంబంలో సరస్వతి పుట్టిందనే చెప్పుకోవాలి.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఈ చిట్టి తల్లి పదవ తరగతిలో కూడా టాపర్ గా నిలిచింది.. తన చిన్న తనం నుండి ప్రభుత్వ హాస్టల్స్ లో ఉంటూ, కష్టపడి చదివిన నందిని ఎంపిసి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 965 మార్కులను సాధించింది.. ఇంటర్ తరువాత తదుపరి చదువులకై నందిని ఇంటి వద్దే ప్రిపేర్ అవుతుంది.. కార్పోరేట్ స్థాయి చదువులే కాదు, ప్రభుత్వ చదువులలో కూడా సత్తా సాధించవచ్చని నందిని నిరూపించింది.. మొదటి నుండి చదువుల్లో టాపర్ గా నిలిచిన చిన్నారి ఇంజనీరింగ్ విభాగంలో అడుగు పెట్టడానికి ప్రయత్నిస్తుంది.. తనకు చదువు చెప్పి, అన్ని విధాలుగా ముందున్న గురువులకు, కన్న తల్లి తండ్రులకు నందిని కృతజ్ఞతలు తెలిపింది..

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.

ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# ఖమ్మంలో కదం తొక్కిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు



## ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ కర్ర సాము కరాటే క్రీడాకారుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**మందమరి టౌన్ ఏప్రిల్ 25 క్రైమ్ మిర్రర్:** జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ మార్కెట్ ప్రాంతం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మందమర్రి కర్ర సాము క్రీడాకారులు కరాట క్రీడాకారులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 26 మంది మరణించగా మిగతావారు గాయపడ్డారని కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి మళ్లీ ఇలాంటి ఘటన పునరుద్ధరణ కాకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి కనపర్తి రమేష్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అడ్వైజర్ హరికృష్ణ, సీనియర్ మాస్టర్స్ రాజేష్, రమేష్ రాజా, రవి, కృష్ణ, కుమార్, శృతి, హర్ష, వినయ్ , రాజేశం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో మృతులకు మాజీ కౌన్సిలర్ ఉషారాణి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల చోటు చేసుకున్న ఉగ్రదాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని ద్రవింపజేసిన ఘటనగా అభివర్ణించబడుతోంది. ఈ దారుణ ఘటనలో మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ ఉషారాణి నాయకత్వంలో నార్సింగ్ లోని ప్రధాన కూడలిలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, సంఘ సేవకులు పాల్గొన్నారు. వారందరూ మౌనంగా కొవ్వొత్తులు చేపట్టి, మృతుల పట్ల ఘనమైన నివాళులు అర్పించారు. దేశంలో శాంతి, భద్రత కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలని, ఉగ్రవాదాన్ని తిప్పికొట్టేందుకు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఉషారాణి అన్నారు.......

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన గ్రామస్తులు




జమ్ము కాశ్మీర్ పహల్గాంలో ఉగ్ర దాడిని ఖండిస్తూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇప్పాయిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పహల్గాంలో విహారయాత్రకు వెళ్లిన సామాన్యమైన జనమును మతం పేరు అడిగి చంపడం ఏయమైన చర్య అని ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కులమతాలు అనే తేడా లేకుండా భారతీయులము అంత కలిసి ఏకదాటిపైకి వచ్చి ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి అండగా ఉండి ప్రతి ఒక్కరూ ఏకదాటిపైకి వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండుమల్ల ఆనంద్ కుమార్, గౌడ సంఘం గ్రామ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ జంగం మల్లయ్య, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు గాదే.రామయ్య, బిజెపి పార్టీ నాయకులు వెన్నచేటి ప్రభాకర్, గాదే మల్లేష్, గ్రామ పెద్దలు వాడెల బాలచంద్రి, గుండుమల్ల సంగయ్య, కమ్మరి సుధాకర్, మెరుగు శ్రీశైలం, గొల్ల రమేష్, మంగలి అంజలయ్య, డాక్టర్ భీంసింగ్, ఎర్రం బాలకృష్ణయ్య, వెన్న శెట్టి ఆనంద్, మాల వెంకటయ్య, పిన్నెమోని. నరసింహులు, పెంటయ్య, మహమ్మద్ అస్లం, యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి పిఆర్సి వెంటనే అమలు చేయాలి ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడీఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు. జేఏసీ కార్యాచరణ అంచలంచెలుగా ప్రకటించడంలోనే ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఉద్దేశం ఉన్నదని అన్నారు. 30 రోజులు నిరంతరాయంగా పనిచేస్తున్న ఉద్యోగులు తమకు రావలసిన న్యాయబద్ధంగా రావలసిన జీతాన్నే అడుగుతున్నామని ఉద్యోగులు తమ సొంత డబ్బులు దాచుకున్న జిపిఎఫ్ లోన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల అయినా రావడంలేదని దీంతో ఉద్యోగ వర్గం తీవ్ర మనోవేదనకు గురవుతుందని జగదీశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రము కోసం కొట్లడిన ఉద్యోగులకి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశాక 5 డి ఏ లు పెండింగ్ ఉన్నయి. ఉమ్మడి రాష్ట్రము లో 2 డి ఏ లకి మించి ఎప్పుడు పెండింగ్ లో లేవు ఉద్యోగుల లో 95% పేదరికములోనే ఉన్నారని జీతం మీదనే వాళ్ళు బ్రతుకుతున్నారని వాళ్ల సంక్షేమం కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని మారం జగదీశ్వర్ కోరారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ మంత్రుల పేషీల్లో ఉద్యోగ సంఘ నాయకులని గుర్తించడం లేదని దీనిని బట్టి ఉద్యోగ సంఘాల పై ప్రభుత్వానికి ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుందని మారం జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డియర్‌నెస్ అలవెన్స్ చెల్లింపు బకాయిలతో సహా 5 డీఏ ల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని, వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా టీజీఈ జేఏసీ తో సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. నెలకి 650 కోట్లు బకాయిలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటకీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఏప్రిల్ మాసం నుండి సప్లిమెంటరీ బిల్స్ ఉండవు అన్నారు. అది అమలు కావడం లేదు.

హెల్త్ కార్డులు మీద ఎన్ని సార్లు ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు, పైగా రీయింబర్స్మెంట్ ఇచ్చారు. ఈరోజు ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ ర్యాలీ ఉద్యోగ సదస్సుకు హాజరైన ఉద్యోగుల స్పందన చూస్తే ఉద్యోగుల్లో ఎంత అసంతృప్తి ఉందో ప్రభుత్వం గమనించాలని క్రింద స్థాయి ఉద్యోగుల నుండి జేఏసీ నాయకత్వంపై విపరీతమైన ఒత్తిడి ఉందని ఏలూరి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై వ్యక్తిగత శ్రద్ధ వహించి, ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మే 4వ తేదీ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో

రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి చావా రవి శ్యామ్ శోభన్ నాయక్ నయీం పాషా, ఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ , కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు , యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాముసూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి , కొణిదెన శ్రీనివాస్ టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య గోపి చంద్, పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్ ఎస్.టి.ఎఫ్ ,జి యాదగిరి ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు , తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూరంపల్లి రాంబాబు టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ .ఎస్కే. మన్సూర్, టీజీవోస్ హౌస్ బిల్డింగు సొసైటీ అధ్యక్షులు పి.విజయ్ కుమార్, టి.జి.ఓ మహిళా విభాగం అధ్యక్షురాలుఉషశ్రీ, శ్రీదేవి, టి.జి. పి.ఆర్.టి యు, దిగుమర్తి శిరీష, మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, వెంకటరమణ, అంజమ్మ డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ ,బి .తిరుపతిరావు, ఎన్ రమేష్ ,గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ,ఐ.జి.ఎస్ రాజు, ఐ. కె. పి. జె. లక్ష్మణరావు, వెంకట రామారావు, అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి, ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలు

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం మండలం కేంద్రంలో గడి కోట ప్రాంగణంలో మహేశ్వరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి యూత్ కు క్రీడలు ఎంతో ఉత్సాహ పరుస్తాయని ప్రతి ఒక్కరూ స్పోర్ట్స్ పై శ్రద్ధ చూపించాలని ఇలాంటి టోర్నమెంట్లో ఇంకెన్నో క్రీడలలో పాల్గొనాలని మహేశ్వరం గ్రామ పెద్దలు తెలియజేశారు. క్రికెట్ టోర్నమెంట్లే కాకుండా రాష్ట్రస్థాయిలో మండల స్థాయిలో గెలిచి బహుమతులు తీసుకురావాలని తెలిపారు, క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు మొదటి బహుమతి రెవెల్లె శంకరయ్య, ప్రథమ బహుమతిగా నిలిచారు. రన్నర్ గా యాదాద్రి డాక్యుమెంట్ వారు ద్వితీయ బహుమతిగా గెలుపొందగా తృతీయ బహుమతిగా శ్రీసాయి బోర్వెల్స్ బహుమతులు పొందారు మహేశ్వరం గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కర్రోల చంద్రయ్య, సయ్యద్ అదిల్ ఆలీ, గదగుంటి జంగయ్య మునగపాటి నవీన్ ,పోతర్ల సుదర్శన్. కాకి కుమార్ పోల్కం బాలయ్య కర్రోళ్ల చంద్రయ్య. వనంపల్లి శ్రావణ్. సయ్యద్ అలీ క్రికెట్ టోర్నమెంట్ టీమ్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## రైతులు దళారులకు వరి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు

### ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

### వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతులు దళారులకు వరి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కనకం మొగులయ్య రైతులకు సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని చౌడపూర్ మరికల్ మల్కాపూర్ కొత్తపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నీరు నీడ అన్ని వసతులు కల్పించాలి అని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారని రైతులు అందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మి యొక్క వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి అని అన్నారు. ప్రభుత్వం సన్నారకం వడ్లకు క్వింటాల్ కి రూ. 2320 తో పాటు అదనంగా క్వింటాల్ కి 500 ల రూపాయల బొనస్ కూడా చెలిస్తుంది అని అన్నారు. దీనిని రైతు సోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, చాకలిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, సత్య కుమార్, రాజేందర్ రెడ్డి, వెంకటయ్య, మన్యం, శ్రీను, రఘు, బలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

## ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం

### శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

**శ్రీనగర్, (క్రైమ్ మిర్రర్):** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

## కుటుంబ సబ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి



**కాన్పూర్, (క్రైమ్ మిర్రర్):** మ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు. కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగి.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళు_న్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

## అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు

### ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి





**విశాఖపట్టణం, (క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.



# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

**బెంగళూరు, (క్రైమ్ మిర్రర్):** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# సుప్రీంలో బోరుగడ్డకు చుక్కెదురు

## బెయిల్‌పై హైకోర్టులోనే తేల్చకోవాలని సూచన

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. తనపై ఉన్న అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. దీనిపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. నకిలీ పత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందుకు ఈ కేసును హైకోర్టే తేల్చుతుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో పాటు మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో బోరుగడ్డను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇటీ-వల హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు కూడా చేసింది. బోరుగడ్డను కొంతకాలం జైలులోనే ఉంచాలని, ఎలా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు అని ప్రశ్నించింది ధర్మాసనం. నకిలీ పత్రాలు సమర్పించి బెయిల్‌పై బయటకు వచ్చారంటూ బోరుగడ్డ బెయిల్ రద్దు చేయాలంటూ ఇటీవల పోలీసులు పిటిషన్ వేశారు.

# ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

## దేశద్రోహం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

**గౌహతి, (క్రైమ్ మిర్రర్):** అసోం ముస్లిం ఎమ్మెల్యే ఒకరు కాశ్మీర్ ఉగ్రదాడిపై పిచ్చికూతలు కూశాడు. దానికి అతడిని వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నాడు. ఉగ్రవాదులకు మద్దుతగా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారంజరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులపై కాల్పులు జరపగా.. మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. కానీ.. ఈ దాడిపై అస్సాంలో విపక్ష పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్ పాకిస్థాన్‌కు మద్దతు పలికాడు. ప్రస్తుత పెహల్గామ్ ఉగ్రదాడి, అంతకుముందు 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి ఘటనలను ప్రభుత్వ కుట్రలో భాగమేనని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశాడు. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.

# లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీ హతం

**శ్రీనగర్, (క్రైమ్ మిర్రర్):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రమంతటా జల్లెడ పడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు మట్టుబెట్టాయి. బందీపొరాలో అల్తాఫ్ ఉన్నట్లు- సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి.



# పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన

**కాకినాడ, (క్రైమ్ మిర్రర్):** పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం అని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఇక, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో పిఠాపురం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.

క్రైమ్ మిర్రర్
బిజినెస్
10
శనివారం
26-4-2025

## సన్‌స్క్రీన్ టెస్టర్ – స్మార్ట్ వాటర్ బాటిల్

వేసవిలో మీ చర్మానికి రక్షణ ఉందా? లేదా? అని ఈ బుల్లి సన్‌స్క్రీన్ టెస్టర్ ద్వారా ఇట్టే తెలుసుకోవచ్చు. చిన్న పెన్‌డ్రైవ్‌లా కనిపించే ఈ పరికరం, నిజానికి ఒక ప్రత్యేకమైన కెమెరా. వేసవిలో ఒళ్లంతా చెమటలు పట్టిన తర్వాత, ఈత కొట్టినప్పుడు, రుమాలుతో ముఖం తుడుచుకున్నప్పుడు, రాసుకున్న క్రీమ్స్ చర్మంపై అక్కడక్కడ మిస్ అవుతుంటుంది. అలాంటప్పుడు ఈ చిన్న కెమెరాలో నుంచి చూసినట్లయితే, సన్‌స్క్రీన్ క్రీమ్ రక్షణ తొలగిపోయిన ప్రదేశాలను డార్క్‌గా చూపిస్తుంది. ఇది పూర్తిగా వాటర్ ప్రూఫ్, అల్ట్రా పోర్టబుల్. దీని ధర రూ.10,311 మాత్రమే! వేసవిలో హైడ్రేటెడ్‌గా ఉండటం తప్పనిసరి. పని ఒత్తిడిలో పడి చాలామంది తరచుగా నీళ్లు తాగటం మరచిపోతుంటారు. ఈ స్మార్ట్ వాటర్ బాటిల్‌తో మీరు హైడ్రేటెడ్‌గా ఉండొచ్చు. ఈ బాటిల్ మీరు నీటిని తీసుకోవడాన్ని ట్రాక్ చేస్తుంది. అంతే కాకుండా, అవసరమైనప్పుడల్లా మిమ్మల్ని చల్లబరచడానికి మంచి కూలింగ్ వాటర్‌ను అందిస్తుంది. అలాగే వ్యాయామాలు, హైకింగ్‌లు, బీచ్ దేస్‌కి తీసుకెళ్లడానికి ఈ వాటర్ బాటిల్ చాలా అనువుగా ఉంటుంది. ఇలాంటి బాటిల్స్ మార్కెట్‌లో చాలానే దొరుకుతున్నాయి.



# బోలెడంత షాపింగ్..!



## పదేళ్లలో రూ.1,90,00,000 కోట్లకు రిటైల్

## 2024లో రూ.82,00,000 కోట్ల వ్యయం

**పెరుగుతున్న మధ్యతరగతి, ఆదాయాల్లో వృద్ధి, డిజిటల్ అవగాహన కలిగిన యువ కస్టమర్లు, విస్తరిస్తున్న మహిళా శ్రామిక శక్తి.. ఇంకేముంది బోలెడంత షాపింగ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా వినియోగదార్లు గత ఏడాది రూ.82,00,000 కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేశారు. మన దేశంలోకి విదేశీ కంపెనీల రాక, అలాగే బీటూసీ బ్రాండ్లు వెల్లువెత్తడం, మారుతున్న ప్రజల అభిరుచులతో రిటైల్ మార్కెట్ అంచనాలను మించి రికార్డులను సృష్టిస్తోంది. వచ్చే దశాబ్దంలో భారతీయ రిటైల్ మార్కెట్ ఏటా 8.8 శాతం వృద్ధి చెంది 2034 నాటికి రూ.1,90,00,000 కోట్లు మించిపోనుందని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త నివేదిక వెల్లడించింది.**

**రిటైల్ రంగం పరుగెడుతోంది..**

2014లో రూ.35,00,000 కోట్ల నుంచి వార్షిక ప్రాతిపదికన రిటైల్ రంగం ఏటా 8.9 శాతం దూసుకెళ్లిందంటే కొనుగోలు తీరుతెన్నుల్లో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవచ్చు. జీవనశైలి, వినోదం కోసం చేస్తున్న వ్యయాలు ఏటా 10 శాతం పెరిగాయి. వ్యవస్థీకృత రిటైల్‌లో పెట్టుబడులు 2014%–%2024 మధ్య రెండింతలయ్యాయి. ఈ కాలంలో ఆన్‌లైన్ షాపింగ్‌లో 30 శాతం వృద్ధి నమోదైంది. వినియోగానికి అనుగుణంగా రిటైల్ రంగం పరుగెడుతోంది. భారతదేశ వినియోగ వృద్ధి ఇతర ఆర్థిక వ్యవస్థల కంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ నేపథ్యంలో 2030 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని అంచనా. 32.5 కోట్లుగా ఉన్న గృహాల సంఖ్య 2034 నాటికి 40.7 కోట్లకు చేరుకోనుందని నివేదికలు చెబుతున్నాయి.

**విదేశీ బ్రాండ్లకు సై.. ప్రపంచీకరణ, విదేశీ**

బ్రాండ్ల పట్ల భారతీయులు సాను కూలంగా భావిస్తున్నారు. గ్లోబల్ బ్రాండ్లకై వినియోగ దారుల డిమాండ్‌ను తీర్చడానికి గడిచిన నాలుగు సంవత్సరాల్లో భారత్‌కు 60కిపైగా విదేశీ సంస్థలు ఎంట్రీ ఇచ్చాయి.

**ఆర్థిక స్తోమతనుబట్టి..**

వినియోగదార్ల కొనుగోళ్లను నిర్ణయి స్తున్న అంశాలు ఆర్థిక స్తోమతనుబట్టి మారు తున్నాయి. దిగువ మధ్యతరగతి కస్టమర్లలో అత్యధికుల షాపింగ్‌ను ధర ప్రభావితం చే స్తోంది. మధ్య తరగతి, అధిక ఆదాయ కుటుంబాల్లో ఎక్కువ మంది ఫీచర్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు.

**కొనుగోలు నిర్ణయం ఇలా..**

ఏదైనా వస్తువును కొనుగోలు చేయాలంటే అత్యధికులు ఆఫ్‌లైన్‌పైనే ఆధారపడుతున్నారు. అంటే ప్రత్యక్షంగా దుకాణాలకు వెళ్లి కావాల్సిన ఉత్పత్తులను చూసి, ముట్టుకుని నిర్ణయం తీసుకుంటున్నారన్న మాట. మిశ్రమ మార్గాలలో అంటే నేరుగా షాప్‌కు వెళ్లి వస్తువులను పరిశీలించి ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టడం లేదా ఆన్‌లైన్‌లో పరిశోధించి ఆఫ్‌లైన్‌లో కొనడం.

**లోకల్‌కే మొగ్గు..**

భారతీయ బ్రాండ్లు, స్థానిక ఉత్పత్తులను కొనడానికి జనం ఇష్టపడుతున్నారు. 2016 నుండి భారత్‌లో 600లపైచిలుకు స్వదేశీ డైరెక్ట్ టు కంజ్యూమర్ (డీటీసీ) బ్రాండ్లు ఉద్భవించాయి.




## పహల్గాం ఘటన: ఎల్ఐసీ కీలక ప్రకటన

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తరువాత బాధితుల కుటుంబాలకు అండగా నిలబడటానికి.. త్వరితగతిన డెత్ క్లెయిమ్ పరిష్కారాలను అందించడానికి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (LIC) ఓ స్పెషల్ విండోను అందుబాటులోకి తీసుకొచ్చింది. "పహల్గాంలో అమాయక పౌరుల మరణం పట్ల ఎల్ఐసి ఆఫ్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. మరణించిన వారి డెత్ క్లెయిమ్‌ను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబానికి ఎల్ఐసి ఆఫ్ ఇండియా అండగా నిలుస్తుంది" అని ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ సిద్ధార్థ మొహంతి ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. డెత్ క్లెయిమ్ ప్రక్రియ పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉందని క్లెయిమ్‌దారులు తప్పకుండా గమనించాలి. ఈ ప్రక్రియను ప్రారంభించడానికి, నామినీ అవసరమైన అన్ని పత్రాలను తీసుకొని పాలసీని జారీ చేసిన ఎల్ఐసీ శాఖను సంప్రదించాలి. పాలసీ ప్రీమియంలు రెగ్యులర్‌గా చెల్లించి ఉంటే లేదా గ్రేస్ పీరియడ్‌లోపు మరణం సంభవించినట్లయితే క్లెయిమ్ సెటిల్‌మెంట్‌కు అర్హత ఉంటుంది.

**క్లెయిమ్ ప్రాసెస్**

- నామినీ అవసరమైన పత్రాలతో.. పాలసీ జారీ చేసిన ఎల్ఐసీ బ్రాంచ్‌ను సంప్రదించాలి.
- పాలసీ నంబర్, తేదీ, మరణించడానికి కారణం వంటి వివరాలతో LIC సర్వీసింగ్ బ్రాంచ్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయాలి.
- నామినీదారునికి, మరణించిన వ్యక్తికి గల సంబంధాన్ని తెలియజేయడానికి ఫారమ్ A ను సబ్మిట్ చేయాలి.
- అధికారిక మరణ ధ్రువీకరణ పత్రంగా.. స్థానిక మరణ రిజిస్టర్ నుంచి ధ్రువీకరించిన పత్రాలను సమర్పించాలి. వయస్సు ధ్రువీకరణ కోసం ఆధార్ లేదా పాన్ కార్డు వంటివి ఇవ్వాల్సి ఉంటుంది.
- మరణ ధృవీకరణ పత్రాలకు బదులుగా, ఉగ్రవాద దాడి కారణంగా పాలసీదారు మరణించినట్లు ప్రభుత్వ రికార్డులలో ఉన్న ఏవైనా ఆధారాలు లేదా కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన ఏదైనా పరిహారం వంటివి పాలసీదారు మరణించినట్లు నిర్ధారించడానికి ఉపయోగపడతాయి.
- వీటన్నింటినీ.. పరిశీలించి ఎల్ఐసీ క్లెయిమ్ సెటిల్ చేస్తుంది.

# భారీగా పెరిగిన టెలికం కంపెనీల ఆదాయం: ఏకంగా..

### ఆదాయంలో వృద్ధి పరిమితమే


### టెలికం, రిటైల్‌లో బలమైన పనితీరు

### క్యూ4పై క్రిసిల్ రేటింగ్స్ అంచనా

ముంబై: భారత కంపెనీల ఆదాయ వృద్ధి ఈ ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో (2024%–%25 క్యూ4) ఫ్లాట్‌గా 5%–%6 శాతం స్థాయిలో ఉంటుందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. అదే సమయంలో లాభదాయకత విస్తరిస్తుందని పేర్కొంది. కంపెనీల నిర్వహణ మార్జిన్లు 8 శాతం స్థాయిలో ఉంటాయని.. క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే ఇది 0.60 శాతం అధికమని తెలిపింది. ఎన్ఎస్ఈ మార్కెట్ విలువలో 50 శాతం వాటా కలిగిన 400 కంపెనీల ఖాతాలను క్రిసిల్ రేటింగ్స్ విశ్లేషించింది. వినియోగ ఆధారిత రంగాలు ఆదాయ వృద్ధిలో కిలక పాత్ర పోషిస్తాయని తెలిపింది. కన్స్యూమర్ డిస్క్రిషినరీ ఉత్పత్తులు, సేవలు, స్టెపుల్ సర్వీసెస్ విభాగాల్లో ఆదాయం 8%–%9 శాతం మేర పెరుగుతుందని పేర్కొంది. "ముఖ్యంగా టెలికం సేవల కంపెనీల ఆదాయం 15 శాతం పెరుగుతుంది. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టారిఫ్‌లను గణనీయంగా పెంచడం, ప్రీమియం 5జీ ప్లాన్లను ప్రవేశపెట్టడం ఇందుకు మద్దతుగా నిలుస్తుంది. రిటైల్ రంగంలో ఆదాయం 17 శాతం వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా వ్యాల్యూ ఫ్యాషన్, ఫుడ్, గ్రోసరీ విభాగాల్లో డిమాండ్ బలంగా ఉంది. స్టోర్ల నెట్‌వర్క్ విస్తరణ కూడా ఇందుకు మద్దతునిస్తుంది"అని క్రిసిల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ పూషన్ శర్మ తెలిపారు.

**ఆదాయాల్లో వృద్ధి..**

క్యూ4లో ఆటోమైబైల్ రంగం ఆదాయం 6 శాతం పెరగొచ్చు. ప్యాసింజర్ వాహన విక్రయాలు ఊపందుకోవడం, ఎగుమతుల వాటా పెరగడం అనుకూలిస్తుంది. ఎఫ్ఎంసీజీ రంగం ఆదాయం 4%–%6 శాతం మేర పెరుగుతుంది. విక్రయాల్లో స్తబ్దత నేపథ్యంలో కంపెనీలు ధరలను పెంచడం ఇందుకు మద్ద తునిస్తుంది. పట్టణ వినియోగంలో స్తబ్దత నెలకొంటే, గ్రామీణ వినియోగం బలంగా ఉంది. ఎగుమతుల ఆదాయం 4 పెరుగుతుంది. ఐటీ సేవల ఆదాయం 2-3 మేర పెరగొచ్చు. ఫార్మాస్యూటికల్స్ ఆదాయం 8% పెరుగుతుంది. వ్యవసాయ రంగంలో ఎరువులు తదితర కంపె నీల ఆదాయం 17%–%19% స్థాయిలో వృద్ధి చెందొచ్చు. వేసవిలో సాగు స్థిరంగా ఉండడం, మెరుగైన దిగుబడులు, ఖరీఫ్‌లో వరికి మంచి ధరలు పలకడం వినియోగాన్ని పెంచుతాయి. నిర్మాణ అనుబంధ రంగాల్లో ఆదాయం కేవలం 1%–%2 శాతమే పెరగొచ్చు. ఏడాది వ్యాప్తంగా చౌక స్టీల్ దిగుమతులతో ధరలు తక్కువగా ఉండడాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది. ప్రభుత్వం దిగుమతులపై సుంకాలు పెంచిన తర్వాత ధరల్లో పెరుగుదలను గుర్తు చేసింది. ఫార్మాస్యూటికల్స్, విద్యుత్, కన్స్యూమర్ డిస్క్రినరీ, టెలికం సేవల్లో మార్జిన్లు విస్తరించొచ్చు. ?ఆటోమొబైల్, ఐటీ సేవలు, ఎఫ్ఎంసీజీ, సిమెంట్, స్టీల్ కంపెనీల మార్జిన్లు తగ్గొచ్చు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.